మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## గొలుసుకట్టు వ్యాపారాల

# జోలికి వెళ్ళవద్దు

### నారాయణ పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట, జూన్ 8 ప్రభాతవార్త :** మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్ధికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్‌లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి

### శుభాకాంక్షలు తెలిపిన పేట ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** మంత్రిగా ప్రమాణ స్వీ కారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని పేట ఎమ్మెల్యే డా.పర్ణికరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి రావడం పట్ల సంబరాలు : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావడం పట్ల ఆదివారం నారాయణపేట పట్టణం గొడుగుగేరి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణ సంచాను కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి వాకిటి శ్రీహరితో పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

## ఇకనైనా ఆత్మకూర్

# కళ నెరవేరేనా..

### ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు అయ్యేనా..

**ఆత్మకూర్ జూన్ 8, ప్రభాతవార్త :** గడచిన పది సంవత్సరాలుగా ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలంటూ కొనసాగుతున్న ఆందోళనలో భాగంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కి మంత్రివర్గ విస్తరణలో చోటు లభించడంతో ఇకనైనా ఆత్మకూర్ కళ నెరవేరుతుందా అంటూ పలువురు విశేషంగా చర్చించుకుంటున్నారు. గత పది సంవత్సరాలుగా ఆత్మకూరు పట్టణం నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మూడు ముక్కలు కావడంతో ఉమ్మడి జిల్లాలోని తీవ్రంగా నష్టపోయిన ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలంటూ కొనసాగిన ఉద్యమాలు నేటికీ కొనసాగుతూ ఉండడం విశేషం గత శాసనసభ ఎన్నికల సమయంలో ఆత్మకూర్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయించేందుకు తాను అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటానని వాకిటి శ్రీహరి స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఈ ప్రాంత ప్రజలు ఆయనకు పట్టంకటే కార్యక్రమంలో తమ వంతు పాత్ర పోషించారు ఇదిలా ఉండగా ఆదివారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిడి శ్రీహరికి గడచిన 28 సంవత్సరాల తరువాత మక్తల్ ఎమ్మెల్యేకు మంత్రివర్గ విస్తరణలో చోటు తగ్గడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా తమ సమస్యల పరిష్కారానికి నూతన మంత్రివర్యులు తక్షణమే చర్యలు చేపట్టాలంటే పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. నియోజకవర్గం లో భాగంగా అమరచింత నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా చేయడంతో ఎందుకు కొరకాకుండా పోయిందని అన్ని విధాలుగా నష్టపోయిన తమను ఆదుకునేందుకు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడమే ఏకైక మార్గమని పలువురు అఖిలపక్ష నాయకులు మొరపెట్టుకున్నారు



ఆత్మకూరులో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు..

అంతేకాకుండా ఉమ్మడి ఆత్మకూరు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా కేవలం బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న బీడీ కార్మికులకు శాశ్వత బీడీ కార్మిక ఆసుపత్రి భవనం లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న విషయాన్ని నూతన మంత్రివర్యులు తక్షణమే ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని బీడీ కార్మిక సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు అంతేకాకుండా ఉమ్మడి జిల్లాకు వరప్రదాయమైన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పూర్తి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించే విధంగా జూరాల ప్రాజెక్టులో పూడికతీత విషయంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తుంది ప్రస్తుత వర్షాకాలం ప్రారంభంలోనే దూరాల ప్రాజెక్టు నుండి మొత్తం నియోజకవర్గ పరిధిలోని అన్ని ఎత్తిపోతల పథకాలకు నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టి ఈ ప్రాంత రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించే తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు అంతేకాకుండా ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలో చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చేనేత కార్మికులకు పూర్తిస్థాయిలో బీమా సౌకర్యం కల్పించి చేనేత రుణమాఫీకి తమ వంతు ప్రయత్నం చేసి తమను ఆదుకోవాలని పలువురు చేనేత కార్మికుల సైతం విజ్ఞప్తి చేస్తున్నారు ప్రధానంగా నియోజకవర్గ కేంద్రంగా గతంలో వెలుగు వెలిగిన అమరచింత పట్టణానికి డిగ్రీ కళాశాల మంజూరి చేయిస్తామని గతంలో పలువురు పాలకులు స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ నేటికీ నెరవేరకపోవడం పట్ల ఈ ప్రాంత యువకులు పలు ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తించి తక్షణమే అమరచింత పట్టణంలో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మంత్రివర్యులు చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నష్టపోయిన అమరచింత ఆత్మకూర్ పట్టణాలకు నూతన మంత్రివర్యులకు సమస్యలతో స్వాగతం చెబుతూ ఉమ్మడి మండల యువకులు, రైతులు కార్మికులు తమ వంతు ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆత్మకూరులో

# సంబరాలు...

మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిడి శ్రీహరికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దాకడంతో మున్సిపల్ కేంద్రమైన ఆత్మకుర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బనసంచా కాలుస్తూ ప్రజలకు సీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరికి మంత్రి పదవి తగ్గడంతో మక్తల్ నియోజకవర్గమే కాకుండా ఉమ్మడి ఆత్మకూరు మండలాన్ని అభివృద్ధి పరిచేందుకు బాటలు వేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు గంగాధర్‌గౌడ్ రహమతుల్లా అజ్మతుల్లా నల్లగొండ శ్రీనివాసులు గాలి పంపు శ్రీనివాసులు ఇర్లదిన్నె శ్రీనివాసులు బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి

# అనే నేను

### నాడు సర్పంచ్‌గా ప్రస్థానం ప్రారంభం

### నేడు మంత్రిగా ప్రమాణ స్వీకారం

### మక్తల్ నియోజకవర్గంలో మిన్నంటిన సంబరాలు

**మక్తల్ టౌన్,జూన్ 8 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో సాధారణ కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ విద్యాభ్యాసాన్ని మక్తల్‌లోనే పూర్తి చేసుకొని ఇంటర్ డిగ్రీ మహబూబ్‌నగర్ పట్టణంలో చదువుకొని ఎన్ఎస్‌యుఐ (1990,93) అధ్యక్షుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వాకిటి శ్రీహరి 2001లో మక్తల్ మేజర్‌పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన తర్వాత ప్రజల ఆదరాభిమానాలు మన్ననలు పొంది మళ్లీ రాజకీయంలో జడ్పిటిసిగా, జిల్లా జడ్పిటిసి ఫ్లోర్ లీడర్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. 2014 నుండి 2016 సంవత్సరం వరకు నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత 2022 పార్టీ అధ్యక్షుడిగా తన ప్రస్థానాన్ని కొనసాగించారు. అంతలోనే 2023లో శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యే టికెట్ రావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలవడం జరిగింది. నేడు మక్తల్ నియోజకవర్గం లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎల్కోటి ఎల్లారెడ్డి మార్కెటింగ్ శాఖ మంత్రిగా చేసిన తర్వాత తెలంగాణలో రాష్ట్ర ఏర్పడిన తర్వాత మక్తల్ నియోజకవర్గం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మక్తల్ ప్రజలకు ఒక వరంలా మారింది. మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారోత్సవానికి మక్తల్ నుండి అభిమానులు భారీగా తరలి వెళ్లారు. మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు మంత్రి పదవి వచ్చిందని మక్తల్ పట్టణంలో బీ ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.



మక్తల్‌లో బాణసంచా పేలుస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## నేడు మృగశిర కార్తె ప్రారంభం

# సాగుకు శ్రీకారం చుట్టనున్న రైతాంగం

**నర్వ,జూన్ 8 ప్రభాతవార్త :** వర్షాకాలానికి నాంది పలికే మృగశిర కార్తె ఆదివారం నుంచి ప్రారంభమయ్యింది.మొదటిరోజు ఘనంగా జరు పుకునేందుకు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా రైతాంగం సిద్ధమైంది.వానాకాలం సాగుకోసం ఉగాది తర్వాత దుక్కి దున్ని పొలాలను సిద్ధం చేసుకున్న రైతులు,రోహిణి కార్తెలో కురిసిన వర్షాలకు కంది,పెసర పంటలను సాగు చేయడం ఆన వాయితీగా వస్తున్నది.ఆ తరువాత జూన్‌లో వచ్చే మృగశిర కార్తె వర్షానికి సూచికగా ఆ రోజు రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు.



నాగలితో పొలం దున్నుతున్న రైతు

**నాటు కోడి మాంసం తప్పనిసరి..**

మృగశిర కార్తెను పల్లె ప్రజలు మిరుగు కార్తెగా పేర్కొంటారు.ఆ రోజు ఇళ్లల్లో తప్పని సరిగా ప్రత్యేక వంటకాలు చేసుకుంటారు.మాంసా హారులు నాటు కోడి మాంసాన్ని ఆరగిస్తారు.వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని వేసవి కాలం ముగిసి వర్షాకాలంలో వచ్చే చలిని తట్టుకునేందుకు కోడి మాంసాన్ని ఆహారంగా తీసుకుంటారు. అదే రోజు సాయంత్రంమద్యం,కల్లుతో విందుచేసుకుంటారు. శాఖా హారులు మాత్రం తీపి వంటకాలు చేసుకుంటారు.ఇంగువ,బెల్లంతో గుళికలను తయారు చేసుకొని వాటిని మింగుతారు.

**పెరిగిన ధరలు..**

కోడి ధరలు పెరిగాయి. దీంతో వీటిని కొనుగోలు చేయడం చాలామందికి ఆర్థికభారంగా మారింది. నాటు కోళ్ల కిలో రూ.350 పలుకుతుండగా, ఒక్కో కోడి రూ.700 ధర పలుకుతోంది. ప్రస్తుతం డిమాండ్ దృష్ట్యా ఇంత డబ్బు పెట్టినా నాటుకోళ్లు దొరకని పరిస్థితి నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా ఉన్నది.ఫారం కోళ్ల కిలో రూ.150 పలుకుతుండగా,ఒక్కో కోడి రూ.300రూ.350 పలుకుతన్నాయి.బాయిలర్ చికెన్ కిలో 300 ఫారం కోళ్ల కిలో రూ.240 పలుకుతోంది.

## పిడుగుపాటుకు కోడె దూడల మృతి

**బిజినేపల్లి,జూన్8 ప్రభాతవార్త:** వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురై కోడె దూడలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రైతు క్యామ శ్రీశైలం తెలిపిన వివరాల మేరకు వ్యవసాయ పనుల నిమిత్తం కాడెద్దులను తీసుకెళ్లి పొలం గట్టున ఉన్న చెట్టుకు కట్టి వ్యవసాయ పనుల్లో నిమగ్నమైనట్లు తెలిపారు. ఒక్కసారిగా కురిసిన గాలి వర్షానికి సమీపంలోని ఇంటికి వెళ్లినట్లు తెలిపాడు. కురిసిన భారీ వర్షానికి పిడుగు పడటంతో చెట్టుకు కట్టి ఉంచిన రెండు కార్డులు అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించాడు. అప్పటిదాకా ప్రాణంతో ఉన్న కాడెద్దులు మృతి చెందడాన్ని తట్టుకోలేక బాధిత రైతు రోదన పలువురిని కన్నీరు పెట్టించింది. దాదాపు లక్ష 50 వేల విలువచేసే కాడెద్దుల మృతితో నష్టపోయిన రైతు శ్రీశైలంలో ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ మాధవి మాధవరెడ్డి,తోటి రైతులు కోరారు.



పిడుగుపాటుకు మృతి చెందిన కాడేద్దులు

## పెళ్లికి వెళ్లి వస్తు

# తల్లి కొడుకు దుర్మరణం

**నవాబుపేట, జూన్ 8 ప్రభాతవార్త :** బంధువుల పెళ్లికి హాజరై ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తూ ట్రాక్టరును ఢీకొని అక్కడికక్కడే తల్లి కొడుకు మృతి చెందిన ఘటన నవాబుపేట మండల పరిధిలోని రేపల్లె గేటు దగ్గర జరిగింది. నవాబుపేట మండల కేంద్రానికి చెందిన మరికంటి లక్ష్మమ్మ ఆమె కుమారుడు యాదగిరి ఇద్దరు కొందుర్గులోని పెళ్లికి హాజరై తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్షతగాత్రులను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తల్లీ, కొడుకులు

# లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

### ఒకరు మృతి ఐదు మందికి గాయాలు

**పెబ్బేరు, జూన్ 8 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పరిధిలో ఆదివారం తెల్లవారుజామున తెల్లవారు జామున మూడున్నర గంటల సమయంలో ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కాలేజ్ ఎదురుగా చిత్తూరు నుండి హైదరాబాదు వెళుతున్నటువంటి జగన్ ట్రావెల్‌కి సంబంధించిన ప్రైవేటు బస్సు ఎన్ఎల్ 01బి9555 డ్రైవర్ నరేష్, నివాసం తగ్గాయిపల్లి గ్రామం కడప జిల్లా బస్సు వేగంగా అజాగ్రత్తగా నడిపి తన ముందు వెళ్తున్నటువంటి ఒక కర్ణాటక బస్సు కెఏ 57ఎఫ్1615 తగిలించి దాన్ని తప్పించబోయి దాని పక్కన వెళ్తున్నటువంటి మరొక లారీ ఏంహెచ్30 బిడి1334ని ఢీకొట్టడం వల్ల జగన్ ట్రావెల్స్ బస్సులో డ్రైవర్ పక్కన కూర్చున్నటువంటి హెల్పర్ నాగేంద్రప్రసాద్ (19) బాల్‌నగర్ కాజీపేట మండలం కడప జిల్లాకు చెందిన వ్యక్తి బస్సు ముందు అద్దం పగలడంతో బస్సు ముందు భాగంలో పడ్డాడు. అదే బస్సు నాగేంద్రప్రసాద్‌పై వెళ్లడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ప్రయాణికులైన చిత్తూరు జిల్లాకు చెందిన స్వాతి, కడప జిల్లాకు చెందిన క్రాంతి ఇద్దరికీ కాలు విరిగిపోయాయి. బస్సు నడిపినటువంటి బస్సు డ్రైవర్ నగేష్‌కు కూడా కాలు విరగగా గాయపడిన వారిని 108 సాయంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. మృతుని తండ్రి సుబ్బారాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పెబ్బేర్ ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలియజేశాడు.



లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు



బస్సు కింద మృతి చెందిన నాగేంద్రప్రసాద్

## బడి ఈడు పిల్లలను

# బడిలో చేర్పించాలి

### ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ పొలంలో తల్లిదండ్రులకు అవగాహన

**ఉప్పునుంతల,జూన్ 8 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నటు వంటి బడిబాట 2024,26 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల నమోదు ప్రక్రియను మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాల యందు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఆదివారం వ్యవసాయపొలాల్లో పనిచేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు ఉపాధ్యాయుల బృందం వెళ్లి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారికి అవగాహన కల్పించారు.పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందించడం, 5వ తరగతి -మిగతా2లో..



పంట పొలాల వద్దకు వెళ్ళి వివరిస్తున్న ఉపాధ్యాయులు

# నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం

- జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే
- గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు
- ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం
- జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,జూన్ 8 ప్రభాతవార్త :** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం అని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తిగా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,నియంతృత్వ పోకడతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణంలో పరిపాలన నందిస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలకు నిత్యావసరాలను సమాకుర్చడంలో, రైతులకు,వ్యాపారస్తులకు మౌలిక వసతులు, సాగు నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించడం విఫలమైదని, నిర్లక్ష్యానికి,నిస్పృహకు లోనైన ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కాణంగా నిలిచేలా చేసి చూపిస్తానన్నారు. చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయిన వనపర్తి జిల్లా, మండలాల ప్రెస్‌క్లబ్ స్థలం, భవన నిర్మాణం,అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువవికసం పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటానని జర్నలిస్టులకు భరోసా కల్పించారు. జర్నలిస్టుల కుటుంబాలకు విద్య, వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు. జర్నలిస్టులకు భవిష్యత్తులో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం అయినా చేసేందుకు ఏళ్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.



పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి

## ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ శ్రీకారం

**ఉప్పునుంతల, జూన్ 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు. ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఆదివారం మండల నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల ఇంటి కల నెర వేరుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మోర లింగమయ్య, కర్నాటి సత్యనారాయణ, పాతుకుల రామచంద్రయ్య, మేడమోని భాస్కర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన నాయకులు

## మంత్రివర్గంలో స్థానం కల్పించడంపై హర్షం

**నారాయణ పేట, జూన్ 8 ప్రభాతవార్త :** వెనుకబడిన నారాయణపేట జిల్లా నుండి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్రమంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వాకిటి శ్రీహరిని మంత్రిని చేయడంతో వెనుకబడిన నారాయణపేట జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చారన్నారు. బిసి, యస్సి, ఎస్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఆయా వర్గాల ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రి వర్గంలో తీసుకోవడం వెనుకబడిన కులాలకు రాజకీయంగా న్యాయం చేయడం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితం అయిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 6 గ్యారెంటీ పథకాల అమలుతో రేవంత్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.



అధ్యక్షుడు ఎండి.సలీం

## చత్రపతి శివాజీ విగ్రహం పరిశీలన

**నారాయణపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం పేరపళ్లలో గ్రామంలో ఏర్పాటు చేయబోయే ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాట్లను ఆదివారం విగ్రహదా త, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్ కుమార్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి విగ్రహ ఏర్పాటులో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీలైనంత త్వరగా విగ్రహాన్ని ఏర్పాటు చే యాలని విగ్రహం ఉత్సవ కమిటీ సభ్యు లకు సూచించారు. ఆయన వెంట ఫౌండేషన్ సభ్యులతో బాటు గ్రామ యువకులు ఉన్నారు.



ఛత్రపతి విగ్రహ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాజ్‌కుమార్‌రెడ్డి

## జేఈఈ ర్యాంకర్ సంపత్ కుమార్‌కు సన్మానం

**అమరచింత జూన్ 8, ప్రభాతవార్త:** అమరచింత పట్టణానికి చెందిన సంపత్ కుమార్ జేఈఈ మెయిల్ అడ్వాన్స్ ఆల్ ఇండియా 412వ ర్యాంకు సాధించి ఐఐటికి హరత సాధించిన సందర్భంగా ఆదివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థి సంపత్ కుమార్‌తో పాటు తల్లిదండ్రులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్, వీరితోపాటు అరుణ్ కుమార్ భక్తరాజ్, తల్లిదండ్రులు చిన్న బాలరాజ్, లత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి

### శుభాకాంక్షలు మండల కాంగ్రెస్ నాయకులు

**కృష్ణ, జూన్8 ప్రభాతవార్త :** హైదరాబాదులోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన నూతన మంత్రుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని వారి నివాసంలో మండల కాంగ్రెస్‌నాయకులు కలిశారు. ఈ ఆదివారం నూతనమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసినసందర్భంగా మండల యువజనకాంగ్రెస్‌అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, కాంగ్రెస్‌కార్యకర్తలు, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీ హరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ మంత్రిని చేసి బీసీలకు న్యాయం చేసిందని మండల యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ సర్ఫరాజ్ అన్నారు.



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

గురుకుల ప్రవేశాలకోసం ప్రత్యేక తరగ తులు, కంప్యూటర్ విద్య, డిజిటల్ తర గతులు, స్పోకెన్ ఇంగ్లీష్ భోధనోపకర ణాలతో అర్థవంతమైన కృత్యాధార బోధన ఎఫ్‌ఎల్‌ఎన్ విధానంలో నిరం తర సమగ్రమూల్యాంకనం, ఏఐ ఆధా రంగా విద్యాబోధన, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్‌బు క్స్, మధ్యాహ్నభోజనం అందించడం జరుగుతుందని వారికి వివరించారు. తమ పిల్లలను మన ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈరోజు 15మంది విద్యార్థులు పాఠశాలలో చేరినట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయుడు గాజుల వెంకటేష్ తెలిపారు. ఏకంగా పంట పొలాల వద్దకు వెళ్ళి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగిత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి నేటి షెడ్యూల్

**నారాయణపేట, జూన్ 8 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి సోమవారం ఉదయం 11:00గం.లకు నారాయణపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో తెలంగాణ మేధావుల సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 50 మంది రైతులకు అవగాహన సదస్సు, ఉచిత విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:00 గం.లకు నారాయణపేట పట్టణం శీలగార్డెన్‌లో నారాయణపేట మండలానికిచెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలపంపిణీ మధ్యాహ్నం 2:00గం.లకు మండలానికిచెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ సాయంత్రం4:00గం.లకు దామరగిద్ద మండలం మల్రెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్సు వారి ఆధ్వర్యంలో ఇన్సూరెన్సుపై రైతులకు అవగాహన సదస్సు, ఇటీవల మరణించిన ఒక రైతు కుటుంబానికి రూ.5 లక్షల 10 వేల బీమా చెక్కు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

## విద్యుదాఘాతానికి రెండు బర్రెలు మృతి

### ఆదుకోవాలని రైతు వేడుకోలు

**రాజాపూర్, జూన్8 ప్రభాతవార్త:** మండలపరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కింద పడడంతో అక్కడే ఉన్న రెండు బర్రెలు ఒక కుక్క అక్కడికక్కడే మృతి చెందాయి. రాఘవాపూర్ గ్రామానికి చెందిన పిట్టల శేఖర్ తండ్రి లక్ష్మయ్యకు చెందిన రెండు బర్రెలు మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని రైతు పిట్టల శేఖర్ ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నాడు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

**పెబ్బేరు, జూన్ 8 ప్రభాతవార్త :** వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం కింద కృషి విజ్ఞాన కేంద్రం, మహబూబ్‌నగర్ 1 ఆధ్వర్యంలో తోమాలపల్లి, శాఖపురం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు పంటకు అనుగుణంగా భూసార నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కేవీకె శాస్త్రవేత్త డా.ఆర్.అనిత మాట్లాడుతూ – ఖరీఫ్ కాలానికి అనుకూలమైన పంటలుగా ఆముదం, పప్పుదినుసులు వంటి పంటలను ఎంచుకోవాలని, పంటల మార్పుల ప్రకారం భూసారాన్ని మెరుగుపర్చుకోవడం అవసరమని సూచించారు. నూనె గింజల పరిశోధన స్థానం, హైదరాబాద్ శాస్త్రవేత్త డా. జవహర్ భూసార పరీక్షల ప్రాధాన్యత సమతులిత ఎరువుల వినియోగంపై అంతేకాకుండా రైతులకు కుసుమ, ఆముదం పప్పు దినుసుల వంటి ఇంటర్‌క్రాప్ పద్ధతుల ద్వారా అధిక ఆదాయం సాధించవచ్చని , నూతన పంటల ఎంపిక ఆధునిక పద్ధతుల ఉపయోగంపై వివరించారు. ప్రోత్సహించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే చదివిద్దాం

### బంగారు భవిష్యత్తుకు పునాదులు వేద్దాం .. పాఠశాల హెచ్‌ఎం జక్కా రామస్వామి

**ఉప్పునుంతల, జూన్ 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాడూరు గ్రామంలో ఆదివారం జరిగిన ముందస్తు ప్రొ॥ జయ శంకర్ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల జక్కా రామస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకోవాలని నిర్ణయంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమం నిర్వహించుకోవడం, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని లక్ష్యంతో యుపిఎస్ తాడురు పాఠశాల బృందం ఇంటింటి ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. పాఠశాలలో ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచితంగా మధ్యాహ్న భోజనం, ఏఐతో విద్యా బోధన, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, సాంకేతిక పరిజ్ఞానం పెంచుటకు విద్యను అందిస్తున్నామన్నారు. శాస్త్రీయమైన అవగాహనతో విద్యార్థులకు చదువు నేర్పించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సామాజిక పరివర్తన జరుగుతుందని, పరిపూర్ణమైనటువంటి అవగాహన వస్తుందని ఆయన అన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలను అర్థం చేసుకొని వాటిని తొలగించుకొని ఒక ఉన్నతమైన మనిషిగా తయారవుతాడని, పాఠశాలల్లో గుణాత్మకమైన, నైపుణ్యమైన విద్యను అందిస్తున్నామని ఇంటింటి ప్రచారంలో విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యా అభిమానులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జక్కారామస్వామి, శ్యామల, శ్రీనివాసులు, వసంత కుమార్, గోపి, లక్ష్మీనారాయణ, కమల, పద్మ, గ్రామస్తులు చంద్రయ్య, కృష్ణయ్య, తిరుపతయ్య, అశోక్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శివ, తిరుపతయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.



తాడూరులో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పాఠశాల హెచ్‌ఎం జక్కా రామస్వామి

# వాకిటికి మంత్రివర్గంలో చోటు కల్పించడం హర్షం

**భూత్పూర్, జూన్ 8, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి నిజమైన కార్యకర్తలా పనిచేసి గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషిచేసిన మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి తన కేబినెట్ మంత్రివర్గంలో చోటు కల్పించడం పట్ల పలువురు బీసీ, ముదిరాజ్ సంఘాల సభ్యులు, నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కోసం తన సర్వస్వం ధారపోసిన వాకిటిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి రాష్ట్ర కాంగ్రెస్ మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించిందని కాంగ్రెస్ భూత్పూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు ముదిరాజ్ హర్షం చేశారు. నిజాయితీ పరుడైన వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ అధిష్టానం సరైన స్థానాన్నిచ్చిందని పేర్కొన్నారు. వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో చోటు కల్పించడం వల్ల జిల్లాలో ముదిరాజ్‌లు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపుతారని తెలిపారు. ముదిరాజ్ బిడ్డకు రాష్ట్రం మంత్రివర్గంలో చోటు కల్పించడం పట్ల పలువురు ముదిరాజ్ సంఘాల నేతలు, సభ్యులు హర్షం చేసున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాలను ఆదరిస్తూ సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేస్తోందన్న అభిప్రాయం ముదిరాజ్‌లలో సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో చోటు దక్కడంపై దేవరకద్ర ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌లోని వాకిటి నివాసంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మంత్రి వాకిటి శ్రీహరిని స్వయంగా కలిసి శాలువలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని తన నివాసంలో కలిసి అభినందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

# అచ్చంపేట నుంచి ఉల్పర మొల్గర మీదుగా బస్సును నడిపించండి

**ఉప్పునుంతల, జూన్ 8 ప్రభాతవార్త :** టిజిఆర్‌టిసి అచ్చంపేట డిపో అధికారులు అచ్చంపేట నుంచి ఉప్పునుంతల మీదుగా ఉల్పర కల్వకుర్తికి నడిపించే బస్సులు రెగ్యులర్ నడిపించాలని ఉప్పునుంతల, వంగూరు మండలాల ప్రజలు అచ్చంపేట డిపో అధికారులను కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ మార్గం గుండా బస్సులు నడిపించేవారు. కానీ అచ్చంపేట డిపో అధికారులు పూర్తి నిర్లక్ష్యంతో బస్సులు సమయానికి నడపకపోవడంతో ఈ ప్రాంత వాసులు వారిపై నమ్మకం కోల్పోతున్నారు. కల్వకుర్తి డిపో అధికారులపై ఉన్న నమ్మకం అచ్చంపేట డిపో అధికారులపై నమ్మకం కోల్పోతున్నారు. రెగ్యులర్‌గా బస్సులు నడిపిస్తే ప్రయాణికులు ప్రయాణించేందుకు మొగ్గు చూపిస్తారు. కానీ అచ్చంపేట డిపోవారు ఎప్పుడు నడిపిస్తారో ఎప్పుడు తొలగిస్తారో తెలియక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా అచ్చంపేట నుంచి ఉల్పర, మొల్గర మీదుగా కల్వకుర్తికి నడిపించే బస్సు అర్ధాంతరంగా రద్దు చేయడం ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్వకుర్తి డిపో అధికారులు రెగ్యులర్ నడిపిస్తున్నప్పటికీ అచ్చంపేట డిపో అధికారులు ఎందుకు నడిపించడం లేదో అర్థం కాక మండల ప్రజలు సుదూర ప్రాంతాలు వెళ్లి ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట డిపో అధికారుల పట్ల అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆర్టీసీ జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గతంలో నడిపే విధంగా బస్సు సర్వీస్ నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని రెండు మండలాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# అమరచింతలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్

**అమరచింత, జూన్ 8, ప్రభాతవార్త :** అమరచింత మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు, రాఘవ డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలోని ఐదు జడ్పీటిసి పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఏడాదికి పరీక్షలు రాస్తున్న కాలేజీ చదువులు చదవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లలేక విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అమర్చితలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమరచింతలో జూనియర్ కాలేజీ ఏర్పాటు కోసం విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినయ్, రాము, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





అమరచింత లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు కోసం సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ

# డాక్టరేట్ అవార్డు గ్రహీతను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**నారాయణపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** ఇటీవల డాక్టరేట్ అవార్డు పొందిన కాకర్ల భీమయ్యకు డాక్టరేట్ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. ఆదివారం కాకర్ల భీమయ్య నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టరేట్ పొందిన కాకర్ల భీమయ్యకు అభినందనలు తెలుపుతూ సమాజ సేవలో నిమగ్నమైన ఆయనకు సరైన అవార్డు వచ్చిందని కొనియాడారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి సేవలు చేస్తున్నారని ఈ సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ తమిళనాడులోని కన్యాకుమారి వారు ఈ అవార్డును అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలను మరెన్నో చేసి ప్రజల మన్ననాలు పొందాలన్నారు. అంతేకాక అఖిలభారత అయ్యప్ప దీక్ష రాష్ట్ర ప్రచార సమితి ఆధ్వర్యంలో సైతం ఎన్నో సేవలు చేస్తున్నారని, సమాజం కోసం పాటుపడుతూ సమాజంలో మరిన్ని సేవలు చేసేందుకు ఆ భగవంతుడు తనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మునుముందు మరిన్ని అవార్డు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోయిలకొండ విద్యాసాగర్, ప్రసాద్ గౌడ్, చింతనారాయణ, చింత వెంకటయ్య, రామిరెడ్డి, మిర్చి వెంకటయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న ఎర్రశేఖర్

# బిజెపి పార్టీ పట్టణ కమిటీ ప్రకటన : డి.నారాయణ

**వనపర్తి రూరల్, జూన్ 8 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ కమిటీని పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో ప్రకటించడం జరిగింది. ఈ పట్టణ కమిటీకి ఉపాధ్యక్షులు ఉందేకోటి అంజి, జి.ఉపేందర్ యాదవ్, కాటమోని రాణి గౌడ్, అశ్విని గోవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శులుగా దంతోజు నవీన్ చారి, నల్లవోతుల అరవింద్, కార్యదర్శులుగా కడమంచి శివ, అశ్విని పవన్, మందడి మనిషా, కె.రేణుక, పట్టణ కోశాధికారిగా కూన శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్‌గా వంశీయాదవ్, పట్టణ కార్యవర్గ సభ్యులుగా వసంత్ కుమార్ రెడ్డి, కిషోర్‌కుమార్, ఉందేకోటి వెంకటేష్, శ్రీకాంత్ లతో కలిపి 46 మందితో వనపర్తి పట్టణ కార్యవర్గాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా నియామకమైన వనపర్తి పట్టణ కమిటీ పదాధికారులు, కార్యవర్గం అందరూ కలిసి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేసే విధంగా కార్యాచరణ రూపొందించుకొని స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులు

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి



విద్యుద్ఘాతంతో మృతి చెందిన గేదె

**బాలానగర్, జూన్ 8 ప్రభాతవార్త :** విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు, గ్రామానికి చెందిన పెద్దోని రాములు పొలంలో గేదెలను మేపుతుండగా పొలంలో విద్యుత్ స్తంభం వద్ద విద్యుత్ వైరు తగిలి గేదె మృతి చెందింది. గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రైతులు తెలిపారు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షాకాలంలో ఇలాంటి సంఘటనలు పునరావృతమయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, గ్రామాలలోని ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచెను ఏర్పాటు చేయడం, వేలాడుతున్న విద్యుత్ లైన్‌లను సరి చేయడం, విద్యుత్ స్తంభాల సపోర్టు వైర్లకు ఆర్థింగ్ రాకుండా చూసుకోవడం వంటివి చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## తాడురు మొల్గరలో రెవెన్యూ సదస్సులు

**ఉప్పునుంతల, జూన్ 8 ప్రభాతవార్త :** భూభారతి చట్టం అమల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులు నేడు సోమవారం మండలంలోని తాడూరు, మొల్గర గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ప్రమీల తెలిపారు. ఈ సదస్సులకు సకాలంలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను విన్నవించుకోవాలని, రెవెన్యూ అధికారులకు సహకరించి సదస్సులు విజయవంతం చేయాలని తహసీల్దార్ ప్రమీల కోరారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న కే.రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని ఆయా వార్డుల్లో, ఫంక్షన్ హాళ్లలో జరిగిన పెళ్లి వేడుకలకు, డోలారోహణ కార్యక్రమాలకు ఆదివారం భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను, చిన్నారులను ఆశీర్వదించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలప్పకు చేయూత నిస్తాం

### భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి



బాలప్పను పరామర్శిస్తున్న రాజ్‌కుమార్‌రెడ్డి

**నారాయణపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన బాలప్ప షుగర్ వ్యాధి కారణంగా రెండు కాళ్లను కోల్పోయారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి. ఫౌండేషన్ సభ్యులు ఆదివారం గ్రామస్తులతో కలిసి వారి నివాసానికి వెళ్లి బాలప్పను పరామర్శించారు. త్వరలోనే ఫౌండేషన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తామని రాజ్‌కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. రాజ్‌కుమార్‌రెడ్డి వెంట ఫౌండేషన్‌సభ్యులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహనాయుడు, ఎం. సంతోష్, శివరాజ్, కృష్ణయాదవ్, నందకుమార్, వై.సంతోష్, వెంకటరావు, చామకూర నగేష్ గ్రామస్తులు రాజప్ప గౌడ్ ఉన్నారు.

## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న డా. జిల్లెల చిన్నారెడ్డి

**పెబ్బేరు, జూన్ 8 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమాలపల్లి కృపాకర్‌రెడ్డి ఆహ్వానం మేరకు వారి పిల్లల పుట్టు పంచే పుట్టు చీర కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి, జిల్లాల ఆదిత్యారెడ్డిలు హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న నాయకులతో కాసేపు ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, పలు గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**అమరచింత జూన్ 8, ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించిన సందర్భంగా ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. అలాగే పట్టణంలో బస్టాండు నుండి ర్యాలీ నిర్వహించి స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మహంకాళి విష్ణు, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాకేష్ గౌడ్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ వాకిటి శ్రీహరికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించడం అభినందనీయమని వారు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభించడంతో నియోజకవర్గ అభివృద్ధికి నిదర్శనమని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుదాస్, దేవరకొండ లచ్చన్న, మోహన్, మమత, రవికాంత్, బిసి రెడ్డి, భరత్, శివ, సాకలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



మాజీ రాష్ట్ర పతి రామ్‌నాథ్ కోవింద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మద తదితరులు

## మాజీ రాష్ట్రపతిని కలిసిన బానుక నర్మదమల్లికార్జున్

**కంటోన్మెంట్, జూన్ 8 ప్రభాతవార్త:** భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ గోవింద్‌ను ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదమల్లికార్జున్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బానుక మల్లికార్జున్, అధికార ప్రతినిధి బి.ఎన్. శ్రీనివాస్ తదితరులులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు



మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్, జూన్ 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఆదివారం బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్ ముప్పిడి గోపాల్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత వి.నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి కృషి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బోర్డు మెంబర్ బానుక నర్మద

**కంటోన్మెంట్, జూన్ 8 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధప్రాంతాల అభివృద్ధికి కృషిచేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదమల్లికార్జున్ తెలిపారు. ఆదివారం 1వ వార్డులోని హన్‌మాన్‌జి కో-ఆపరేటివ్ సొసైటీ కాలనీలో రూ.36 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను అమె ప్రారంభించారు. ఈ సందర్భంగా బానుక మాట్లాడుతూ బోర్డు పరిధిలో లే అవుట్‌లో ఎటువంటి బోర్డు అనుమతులు లేకుండా నిర్మాణం పనులు చేపట్టడం వల్ల ఫ్లాట్ ఓనర్లు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారన్నారు. అప్పటి సిఈఓ సుజాత గుప్తా చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం వల్ల ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు లభించాయన్నారు. కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, వార్డు అధ్యక్షులు రాఖేష్, రాయల్ కుమార్, ఓం ప్రకాశ్ యాదవ్, కాలనీ అధ్యక్షులు సుంకర సత్య నారాయణ, ప్రతినిధులు గణపతి పటేల్, శ్రీనాథ్‌ఫని, కె.శ్రీనివాస్, చక్రవర్తి పాల్గొన్నారు.

## హిందూ సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న హిందువులు

**నిజాంపేట్, జూన్ 8, ప్రభాతవార్త:** దేశంలో హిందువులందరూ అరబ్, మొగల్ మతోన్మాద ఇస్లాం పాలకుల దారుణాలకు దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు ఒక ఆశాకిరణంలా జన్మించిన ఛత్రపతి శివాజీమహారాజ్ హిందూ మహా సామ్రాజ్య పట్టాభిషిక్తుడైన జ్యేష్ట శుద్ధ త్రయోదశి రోజును మన దేశమంతా హిందూ సామ్రాజ్య దినోత్సవంగా వైభవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటాం. ఆదివారం 352వ హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం(ఆర్ఎస్ఎస్) పిలుపు మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ కోతి బొమ్మల సెంటర్ నుంచి వివిధ రహదారుల గుండా హిందూ సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా జరిగింది. శోభాయాత్రలో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, మధుజీ, కంతేటి సుబ్బారావు, సత్య కాటేపల్లి, రచ్చ చక్రధర్, లక్ష్మీ రామారావు, బిక్షపతియాదవ్, శేషారావు, నరేంద్రచౌదరి, శ్రీనివాస్‌గుప్తా, దాసి నాగరాజు, సుమన్‌రావు, కిశోర్, వెంకటేశ్, కౌశిక్‌నాయుడు, లింగారెడ్డి, వినీత్, అశోక్, భారతి, శిల్ప, కల్యాణి, సూర్యనారాయణ, డాక్టర్ వెంకన్న, జనార్దన్‌రెడ్డి, మధుసూదన్, రాజశేఖర్‌రెడ్డి, బాలాజీనాయక్ పాల్గొన్నారు.

## భజరంగ్ సేనా ఆధ్వర్యంలో సహాయ సహకారాలు



చేప ప్రసాదం వేయిస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షుడు లక్ష్మన్‌రావుగుప్త

**అప్జల్‌గంజ్, జూన్ 8 ప్రభాతవార్త:** మృగ శిర కార్తెను పురస్కరించుకుని చేప ప్రసాదాన్ని వేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త మాట్లాడుతూ ప్రతి ఏటా మృగశిర కార్తె సందర్భంగా చేప ప్రసాదానికి వచ్చే వారికి తమ సేనా తరపునా సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు.



మాగంటి గోపీనాథ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

# మానవ విలువలు కాపాడేవి సంప్రదాయం కళలు

**మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి**



తెలంగాణ అవిర్భావ ఐకాన్ అవార్డులతో సత్కరిస్తున్న మధుసూదనాచారి తదితరులు

**రవీంద్రభారతి, జూన్ 8 ప్రభాతవార్త :** నేటిసమాజంలో మానవతా విలువలు మృగ్యమై పోతున్న దుస్థితిలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, కళలు మానవ విలువలను కాపాడడమే కాకుండా దర్పణం నిలుస్తున్నాయని, ఉజ్వల సంస్థ సకలకళావైభవ కార్యక్రమంతో వాటిని ప్రోత్సహించడం హర్షదాయకమని తెలంగాణ శాసనసభ తొలి సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. దశాబ్దాల పోరాటం, ఎంతోమంది ఉద్యమకారుల, త్యాగధనుల, ఆత్మబలిదానాలతో ప్రజాస్వామికరీతిలో పోరాడి సాధించుకొన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక రాష్ట్రఆవిర్భావ ఐకాన్ అవార్డులతో వివిధరంగాల్లో సేవామూర్తులను సన్మానించడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రముఖ సాంస్కృతిక, సామాజిక, స్వచ్ఛంద సేవాసంస్థ ఉజ్వల ఆధ్వర్యంలో తిలక్‌రోడ్ తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజ రావు కళావేదిక ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయుడు ఎన్.సత్యనారాయణ యాదవ్(సతీష్), సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎం.లక్ష్మి నేతృత్వంలో శనివారం రాత్రి సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన సకల కళావైభవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ తొలి శాసనసభ సభాధ్యక్షుడు,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, గౌరవ అతిథులు అనిల్‌యాదవ్, రాగిణి, డా. కె.వీరభోగ వసంతరాయలు, గౌతమ్, రుద్ర కోటేశ్వరరావు, ఈశ్వరయ్య తదితరులతో కలిసి వివిధరంగాల్లో విశేష సేవలు అందిస్తున్న 12 మంది ప్రతిభావంతులను ఘనంగా సత్కరించి ఐకాన్ అవార్డులను ప్రదానం చేసి ముమ్ముందు తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి శాయశక్తులా కృషిచేయాలనిసూచించారు. సభకుముందు పలు సాంస్కృతిక కళాప్రదర్శనలు ఆహుతులను అబ్బురపరిచాయి.

## ఘనంగా ఏరువాక

**పేట్‌బషీరాబాద్, జూన్ 8 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని సుందర్ ఎద్యుకేషనల్ అకాడమీ, కొంపల్లిలో రైతుల సాంస్కృతిక ఉత్సవమైన ఎరువాక కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎంపికైన 60 మంది రైతు లను గౌరవించి వారి కష్టసాధ్యమైన కృషి పనికి గుర్తింపునిచ్చారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి, సినీనటుడు బాబుమోహన్, సినీనటి కవిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మనకు అత్యంత ముఖ్య మైనవారని, వారి కృషిసేవలను గుర్తించడం చాలా సంతోషకరమన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, మార్కెటింగ్ సమస్యలు, తక్కువ ధరలు మొదలైన విషయాలపై వివరించారు. ఈ కార్య క్రమంలో సహాయ కమిషనర్, హార్టికల్చర్, హందా డాక్టర్ చక్రపాణి, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. ఎస్ఎస్, సెంట్ ఆంథోనీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ ఎన్.పి. సుందర రాజు, నవ నిర్మాణ ఫౌండేషన్, ఫౌండర్ రంబాబు, బిగ్ బాస్ ఫేమ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయం ప్రాముఖ్యత, ఏరువాక పండుగ సంప్రదాయ విలువల గురించి వివరించారు. ఏరు వాక రైతుల వ్యవసాయ కార్యక్రమాల ప్రారంభానికి నాంది అని, ఈ సంప్రదాయన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సేంద్రియ వ్యవసాయం అవసరని, పురుగుమందులు లేని సేంద్రియ పంటలు సాగు చేయడానికి రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన రైతులు తమ కృషి పనికి గుర్తింపు లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సెంట్ ఆంథోనీ స్కూల్ విద్యార్థులు రైతుల కోసం అందమైన సాంస్కృతిక ప్రదర్శనలుచేసి, అందరిని ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల శ్రమకు గౌరవం తెలుపుతూ, సవాళ్లు, అవసరాలను ప్రజలకు తెలియజేసారు.

## మణికొండలో బాల్ బాట్మెంటిన్ పోటీలు ప్రారంభం

**నార్సింగి, జూన్ 8 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మాగాంధీ పార్కులో ఎన్ఎండిసి సహకారంతో ఆదివారం బాల్ బాట్మెంటిన్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో మణికొండ, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, గాయత్రీ, చేవెళ్ల, సీతాఫల్ మండి, అజంపురా, ఎన్‌జిఒ, భోపాల్‌పల్లి, ఘట్కుప్పల్, బిహెచ్ఇఎల్, సంకల్ప జట్లు పాల్గొన్నాయి. యువకులు, వృద్దులు రెండు వేరువేరు ఈవెంట్లను నిర్వహిస్తున్నారు. క్రీడాపోటీలు ప్రారంభించిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆటల వలన సంపూర్ణ ఆరోగ్యం, ఐకమత్యం, విజయ కాంక్ష, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే గుణం పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎండిసి నవరత్న, జెంటిల్‌మెన్ ఆసుపత్రికి చెందిన సంతోష్, సంస్థ అధ్యఉలు రామ్మోహన్‌రావ్, ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్, హరనాథ్‌రెడ్డి, నరహరి శాస్త్రి, రమేష్, శ్రీనివాస్, సలహాదారు అందె లక్ష్మణ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్గంలో సామాజిక న్యాయం

**-మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హసేన్**

**చిక్కడపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటించారని మాలమహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం తెలంగాణ ప్రభుత్వంలో మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనుయాయులు చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి అభినందించి సత్కరించారు. ఆదివారం జరిగిన సమావేశంలో తల్లమల్ల హస్సేన్ సిఎం రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గంలో సామాజిక న్యాయ దిశగా ఎస్సీలలో డాక్టర్ వివేక్ వెంకట స్వామికి, అడ్లూరి లక్ష్మణ్, బీసీలలో వాకిటి శ్రీహరి మంత్రి పదవులు ఇవ్వడం ఎస్టీలలో అసెంబ్లీ ఉపసభాపతిగా డాక్టర్ రామచంద్రనాయక్ ను నియమించటం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ, సోనియా గాంధీలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య, మంచాల వెంకటస్వామి, ముల్లగిరి కాంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం,బేగారీ శివరాజ్, రాష్ట్ర కార్యదర్శిలు దాసరి దేవయ్య, జాతీయ కమిటీ సభ్యులు బండి అశోక్, ముండ్ల గిరి, కాంతయ్య,తెలంగాణ జిల్లాల బాధ్యులు బోయిల అఖిల్, బండ వరప్రసాదరావు పల్ల రాజశేఖర్, దండు రాజు, పాశం వెంకటేశ్వర్లు, గాలయ్య, సామరాజు,కట్ట దుర్గాప్రసాద్, సంద యాదయ్య,ఏడిండ్ల అశోక్, పిడతల శ్రీను, కంచర దాసు ఆనందరావు సామారాజు, మన్నె కృష్ణయ్య, దొంత సత్యం మాల మహానాడు రాష్ట్ర కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.



మంత్రివర్గంలో స్థానంపొందిన వివేక్ వెంకటస్వామిని సత్కరిస్తున్న నేతలు

## ప్రతిభావంతులను సత్కరించడం మంచి సంప్రదాయం

**-తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్**

**చిక్కడపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:** రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం యువజన విభాగం ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవసభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ హాజరై ఉత్తమ ప్రతిభ కబబర్చిన వారికి పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, యువజన విభాగం అధ్యక్షులు పెద్దపట్ల భరత్ కుమార్, యువజన ప్రధాన కార్యదర్శి కడపల సోమేశ్, కోశాధికారి నాయకోటి మహేష్, సమన్వయకర్త శివకుమార్, సెంట్రల్ కమిటీ సభ్యులు శశి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ పాటలు, రాష్ట్ర కోశాధికారి కళ్ళపల్లి రాజప్ప, జిహెచ్ఎంసి అధ్యక్షులు శివ శరణ్, మహిళా అధ్యక్షులు సూర్య శ్రావణి, ప్రధాన కార్యదర్శి విద్యుత్ లత, యువజన కార్యదర్శి గిరుకల ఆంజనేయులు విజయ్ శశివర్ధన్ రవి, జి ఆర్ పి రఘు, రాకేష్ పాల్గొన్నారు.కార్యక్రమంలో 250 మందికి సత్కరించారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులను పంపిణీ

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 8, ప్రభాతవార్త :** కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద కూకట్‌పల్లి నియోజకవర్గంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలకు జన సైనికులకు, వీర మహిళలకు సభ్యత్వ ఐడి కార్డులను కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు ఐదు లక్షల చొప్పున అందించి వారి కుటుంబాలకు భరోసానిచ్చిన అధినేత పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ ఇటువంటి 5 లక్షలు ఇచ్చే ఆలోచన ఏ రాజకీయ పార్టీలో లేదని కేవలం జనసేన పార్టీలోనే ఉందని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేయించిన వాలంటీరులను అభినందిస్తూ రాబోయే రోజులలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి డివిజన్‌కి 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలు చేయించి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలు కొల్లా శంకర్, సలాది శంకర్, దొరబాబు (వెంకట్), పోలే బోయిన శ్రీనివాస్, మత్తి శ్రీనివాస్, ప్రభు చైతన్య, పులగం సుబ్బు, భూ శంకర్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పాదం సూర్యా, పుష్పలత జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సివిల్ సర్వెంట్లు దేశ నిర్మాణంలో కీలకపాత్ర

**-మహారాష్ట్ర పూర్వ గవర్నర్ విద్యాసాగర్‌రావు**

**చిక్కడపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:** సివిల్ సర్వెంట్లు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్ రావు అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ట్వెంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో యుపిఎస్‌సి సివిల్ సర్వీసుల్లో విజయం సాధించిన అభ్యర్థులను సత్కరించే కార్యక్రమం జరిగింది. వీరంతా దేశానికి వెన్నెముకలవలె ఉండడంతో పాటు ఈ వ్యవస్థను డా. బి.ఆర్. అంబేద్కర్, సర్దార్ వల్లభభాయి పటేల్ ఆశయాలను అనుసరించేలా నిర్మించాలన్నారు. భారతదేశం సాంస్కృతికంగా వైవిధ్యభరితమైన దేశం అని చెప్పుకొచ్చారు. అదనపు డీజీపీ మహేష్‌భాగవత్ మాట్లాడుతూ విద్యార్థులకు మార్గనిర్దేశనంచేశారు. ట్వింటిఫస్ట్ సెంచరీ సంస్థ అధినేత కృష్ణప్రదీప్ మాట్లాడుతూ అకాడమి రజతోత్సవ సంవత్సరం 2028 నాటికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కనీసం వంద మంది అభ్యర్థులను యుపీఎస్‌సి సర్వీస్‌కు ఎంపిక చేయడం తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో యుపిఎస్‌సి, గ్రూప్స్ పోటీపరీక్షలకు అత్యుత్తమ శిక్షణ అందించే ప్రముఖ సంస్థగా గుర్తింపుపొందిందన్నారు. 2వేలకుపైగా విద్యార్థులకు ఐఎఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ సర్వీసుల్లో విజయాలు సాధించారన్నారు. సభలో యు-3 పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యపట్ల శ్రద్ధచూపాలి : ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లో నూతనంగా ఏర్పాటైన జనప్రియ అబోడ్స్ వాకర్స్‌క్లబ్ గాంధీ నగర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా జి.నాగాధర్, కె నిరంజన్, కోశాధికారిగా జి హరిప్రసాద్ నియమితులయ్యారు. వీరి చేత డిస్టిక్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. క్లబ్బు నూతన అధ్యక్షుడు జి.నగాధర్ మాట్లాడుతూ తమ క్లబ్బు వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ట్ 301కు అనుబంధంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ పావని, వినయ్కృష్ణ కుమార్, బిజెపి సికింద్రాబాదు పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఏ వినయ్ కుమార్, పూర్వ గవర్నర్ శ్రీనివాస చారి, కాబోయే డిస్టిక్ గవర్నర్ గంగాధర్ రెడ్డి, డిస్టిక్ క్యాబినెట్ కార్యదర్శి శైలజా మోహన్, జనప్రియ అబోడ్స్ కే మల్లేష్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కే మల్లేష్, ఏవీపీ విజయలక్ష్మి జనప్రియ కబోర్డ్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బత్తిని సోదరులు చేపమందుకు మంచి గుర్తింపు

**మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ రాష్ట్ర జైస్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో అన్నదానం, అల్పాహారం పంపిణి

**బేగంబజార్, జూన్ 8 ప్రభాతవార్త:** మృగశిర కార్తెను పురస్కరించుకుని బత్తిని సోదరులు అస్తమా రోగులకు ప్రభుత్వ సహకారంతో చేప ప్రసాదాన్ని తీసుకునేందుకుగా వచ్చేవారికి తెలంగాణ జైస్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో అన్నదానం, అల్పాహారం అందచేశారు. స్టాల్స్‌ను రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ఆల్పాహార, అన్నదాన స్టాల్స్‌ను ప్రారంభించారు. 32 కౌంటర్లను ఏర్పాటు చేసి ఉబ్బసం వ్యాధిగ్రస్థులకు చేపమందు ప్రసాదాన్ని వేశారు. జిహెచ్ఎంసి, ఆర్‌టిసి, ఫైర్‌సర్వీస్, వైద్య ఆరోగ్య శాఖ, జల మండలి పోలీసు, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ, ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆదరణ చూరగొన్నట్లు తెలిపారు. ఐదు తరాల నుండి బత్తిని సోదరులు చేపమందు ప్రసాదానికి చాలా గుర్తింపు వచ్చిందన్నారు. ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థలు విశిష్టమైన సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అగర్వాల్ సేవా సమితి, బద్రి విశాల్ పిత్తి, పలు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా ఏర్పాటు చేసిన అన్నదానం కౌంటర్లను సందర్శించారు.



మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

## అస్ట్రేలియాలో తలసానికి ఘన స్వాగతం

**కంటోన్మెంట్, జూన్ 8 ప్రభాతవార్త:** మాజీమంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటణకు ముగించుకొని తిరిగి స్వదేశానికి విచ్చేస్తున్న సందర్భంగా శనివారం రాత్రి సిడ్నీ నగరంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ యువనేత తలసాని సాయికిరణ్‌యాదవ్ పాల్గొని అక్కడి తెలుగు ప్రజలను కలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటికి సంతాపం**

జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందడం పట్ల తెలంగాణకు, బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు ఏర్పడిందని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాగంటి గోపినాథ్ మరణ వార్త తెలుసుకొని ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యేగా 3 పర్యాయాలు విజయం సాధించి నియోజకవర్గం ప్రజలకు ఎంతో కృషి చేశారన్నారు.

## మాగంటి మృతి పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**సికింద్రాబాద, జూన్ 8 ప్రభాతవార్త:** జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాద్ మృతి పట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ తీవ్ర దిగ్భ్రంతిని వ్యక్తం చేశారు. ఆయన కన్నుమూసిన సమాచారాన్ని జీరించుకోలేక పోతున్నానని పద్మారావుగౌడ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు శాసనసభ్యునిగా విజయం సాధించి ప్రధానంగా పేద, అణగారిన, మైనారిటీ వర్గాల సంక్షేమానికి నిరంతరం మాగంటి శ్రమించారని పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. తనకు సుదీర్ఘ కాలంగా వ్యక్తిగత అనుబంధం ఉందని, నిస్వార్థంగా సేవలు అందించి ప్రజలు, కార్యకర్తలు, అభిమానుల మన్ననలను ఆయన పొందారని తెలిపారు. మాగంటి మృతి పార్టీకి తీరని లోటని పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మాగంటి గోపీనాథ్ మృతి విచారకరం : సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణం విచారకరమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం సంతాప సందేశం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా, తెలుగు యువత అధ్యక్షులుగా వివిధ పదవులు చేపట్టిన మాగంటి గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని పేర్కొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి అభినందనలు

**గౌడ కల్లు సంఘాల సమన్వయ కమిటీ నేతలు**



శ్రీహరిని అభినందిస్తున్న గౌడ కల్లు సంఘాల సమన్వయ కమిటీ నేతలు బాల్‌రాజ్‌గౌడ్, విజయ్‌కుమార్ గౌడ్ తదితరులు

**హైదరాబాద్,జూన్ 8 ప్రభాతవార్త :** బీసీలకు మంత్రివర్గంలో పెద్దపీట వేసి వాకాటి శ్రీహరికి మంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ హర్షం వ్యక్తం చేశారు.మృదు స్వభావి, నిరాడంబరుడు, అణగారిన వర్గాలకు అండగా ఉండే నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడుగా మన్ననలు పొందిన వాకాటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చి బీసీలకు సామాజిక న్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాల్‌రాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టె విజయ్‌కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్యా , ఉద్యోగ, రాజకీయ , సామాజిక రంగాలలో వాటా కల్పిస్తూ ముందడుగు వేసి కేంద్ర ప్రభుత్వం కూడా జన గణన ప్రక్రియ లో భాగంగా కుల గణన చేసేలా చొరవ చూపి కృషి చేసిన మంత్రి శ్రీహరి పాత్ర చాలా ఉందన్నారు. సామాజిక న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ లోని అన్ని కుల సంఘాల అభివృద్ధి చెందడానికి మా బాధ్యతగా నిలబడి న్యాయం చేస్తానని అన్నారు.కుల వృత్తుల సంక్షేమమే మా ప్రధాన ఎజెండా అని భవిష్యత్తులో అన్ని విధాలుగా బీసీలు ముందుకు వెళ్లడానికి రాహుల్ గాంధీ ,మల్లిఖర్జున్ ఖర్గే,రేవంత్ రెడ్డి సహకారం రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ లకు సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకాటి శ్రీహరిను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**నూతన మంత్రి శ్రీహరి ముదిరాజ్‌కు శుభాకాంక్షల వెల్లువ..**

**నార్సింగి, జూన్ 8 ప్రభాతవార్త :** మంత్రివర్గ విస్తరణలో బిసి సామాజిక వర్గం నుంచి మంత్రి పదవిని పొందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతుంది. రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి సాయిముదిరాజ్ మంత్రి శ్రీహరిముదిరాజ్‌కు పుష్పగుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ జనాభాలో సింహభాగమున్న ముదిరాజ్‌లకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్ బిడ్డకు మంత్రివర్గంలో స్థానం ఇచ్చి ముదిరాజ్ వర్గానికి సముచిత స్థానం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.

## కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి బానుక నర్మద

**కంటోన్మెంట్, జూన్ 8 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు మొక్కలు నాటాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. భారత ప్రధానిగా నరేంద్ర మోదీ 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బిజెపి మహంకాళిజిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం 3వ వార్డులోని కంటో న్మెంట్ వర్కుషాప్ వద్ద నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి మాచెర్ల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు అరుణ్, ప్రధాన కార్యదర్శి మధు కొమ్ముల, హరిక్రిష్ణ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గిరిజనుల హత్యాకాండను కేంద్రం ఆపాలి: సిపిఐ

**సరూర్‌నగర్, జూన్ 8 ప్రభాతవార్త:** మావోయిస్టుల ఏరివేత క్రమంలో కేంద్రం అమాయక ఆదివాసి గిరిజనుల హత్యాకాండను కొనసాగిస్తున్నదనీ దీనిని ప్రభుత్వం తక్షణం ఆపాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారిలు డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ లెనిన్‌నగర్‌లో ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల 6వ మహా సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారితో కలిసి పార్టీ పతాకాన్ని ఎగురువేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ మావోయిస్టులు చర్చలకు సిద్ధం అయినా కేంద్రం మాత్రం వారిని అంతం చేయడమే లక్ష్యంగా హత్యాకాండ చేస్తున్నదని ఆరోపించారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. పెట్టుబడిదారి వ్యవస్థల వల్ల సమాజంలో ప్రజల మధ్య అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని ఈ అసమానతలు లేని సమాజం రావాలంటే కమ్యూనిస్టులతో సాధ్యమని తెలిపారు. ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటాలు ఉధృతం చేస్తుందని వారు స్పష్టం చేశారు.

## నేడు నందిగామకు ఎమ్మెల్యే రాక

**నందిగామ జూన్ 8 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పనులకు భూమి పూజ చేసేందుకు సోమవారం ఉదయం9 గంటలకుషాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నందిగామ కు రానున్నట్లు మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ తెలిపారు. అనుక్షణం అభివృద్ధిని ఆకాంక్షి చే ఎమ్మెల్యే వస్తున్న సందర్భంగాకాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇందిరమ్మ గృహ నిర్మాణాల లబ్ధిదారులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వధువుకు 50 వేల రూపాయల విరాళం

**ఘట్‌కేసర్‌రూరల్, జూన్8, ప్రభాతవార్త:** పోచారంమున్సిపల్ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన యు. బలరాం కూతురు వివాహానికి 50 వేల రూపాయల నగదును మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి విరాళంగా అందజేశారు. ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ మాజీ 9 వ వార్డు కౌన్సిలర్ బాల్‌రెడ్డి పాల్గొని నూతన దంపతులకు 50 వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు డి.శంకర్,నాయకులు నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆదర్శయూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు శివచౌదరి, మదన్‌మోహన్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## మంత్రిని కలిసిన ముదిరాజ్ సంఘం నేతలు



**షాబాద్, జున్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న వాకిటి శ్రీహరిని ముదిరాజ్ సంఘం నేతలు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి మంత్రికి హార్థికశుభాకాంక్షలుతెలిపారు.దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూధన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, శంషాబాద్ మాజీ జడ్పిటిసి సభ్యులు నీరటి రాజు, మహేందర్, సాయి, పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో వరలలకు ప్రాధాన్యత కల్పించాలి

**కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త** : తెలంగాణా రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లీంలకుప్రాధాన్యత కల్పించకపోవడం సరికాదని మాజీ ఉపసర్పంచ్ ఎస్.ఎం.గౌసన్ అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గంలో ముస్లీంలకు చోటుదక్కకపోవడంతో ముస్లీం,మైనార్టీల్లో చికాకు కల్గిస్తుందని అన్నారు.ఒక్క ముస్లీంఎంపీ లేదా క్యాబినెట్ మంత్రి కూడా లేకపోవడం సరికాదన్నారు.ఎమ్మెల్సీగా కొనసాగుతున్న అమీర్ అలీ ఖాన్‌ను మంత్రి వర్గంలోకి తీసుకుంటే బాగుండేదని,ముస్లీంలకు సముచిత స్థానం దక్కడం లేదని మైనార్టీల్లో అసంతృప్తి వ్యక్త మవుతుందన్నారు.రానున్న రోజుల్లోనైనామంత్రివర్గంలో ముస్లీంలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## రు.50 వేల విరాళం అందజేసిన మాజీ కౌన్సిలర్

**ఘట్‌కేసర్‌రూరల్,జూన్8,ప్రభాతవార్త:**పోచారంమున్సిపల్ అన్నోజి గూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన యు. బలరాం కూతురు వివాహానికి 50 వేల రూపాయల నగదును మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి విరాళంగా అందజేశారు. ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ మాజీ 9వ వార్డు కౌన్సిలర్ బాల్‌రెడ్డి పాల్గొని నూతన దంపతులకు 50 వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు డి. శంకర్, నాయకులు నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆదర్శయూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు శివచౌదరి,మదన్‌మోహన్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ముస్లీంలకు ప్రాధాన్యత కల్పించాలి

**కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లీంలకు ప్రాధాన్యత కల్పించకపోవడంసరికాదని మాజీ ఉపసర్పంచ్ ఎస్.ఎం.గౌసన్ అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గంలో ముస్లీంలకు చోటు దక్కకపోవడంతో ముస్లీం,మైనార్టీల్లో చికాకు కల్గిస్తుందని అన్నారు.ఒక్క ముస్లీంఎంపీలేదాక్యాబినెట్‌మంత్రికూడా లేకపోవడం సరికాదన్నారు.ఎమ్మెల్సీగా కొనసాగుతున్న అమీర్ అలీ ఖాన్‌ను మంత్రి వర్గంలోకి తీసుకుంటే బాగుండేదని,ముస్లీంలకు సముచిత స్దానం దక్కడం లేదని మైనార్టీల్లో అసంతృప్తి వ్యక్త మవుతుందన్నారు.రానున్న రోజుల్లోనైనా మంత్రివర్గంలో ముస్లీంలకు సముచిత స్దానం కల్పించాలని కోరార

## యువతలో క్రీడాస్ఫూర్తిని నింపే క్రికెట్ టోర్నీ

**కౌన్సిలర్ గోపాల్ గౌడ్**



కొత్తూరు, ప్రభాతవార్త, (జూన్8) : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ మాధవి గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ టోర్నీలో పలు జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు కౌన్సిలర్ చేతుల మీదుగా విన్నర్ షీల్డు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాటాన్లడుతూ యువత శారీరకంగా ధృఢంగా, మానసికంగా చురుకుగా ఉండాలంటే క్రీడలే ఉత్తమ మార్గమని, క్రికెట్ వంటి ఆటల ద్వారా పటుత్వం, పోటీతత్వం పెంపొందుతుందని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతను డ్రగ్స్, సోషల్ మీడియాలో మునిగిపోయే వాతావరణం నుండి దూరంగా ఉంచే అవకాశం ఉందని, భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించే సంకల్పం తనకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కుమ్మరి వెంకటేష్, చిటికెల వెంకటేష్, బండారి భరత్ గౌడ్, వినయ్ కుమార్, సందీప్, వరుణ్, శరత్, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేబినెట్ విస్తరణలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్8)** : విద్యారంగంలో అనుభవం ఉన్న సామాజిక న్యాయంపై నిబద్ధత కలిగిన నాయకుడిని మంత్రిగా నియమించాలని, విద్యాశాఖ బడ్జెట్ వినియోగం, కార్యక్రమాల అమలులో పారదర్శకతను నిర్ధారించడానికి మంత్రి నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో విద్యాశాఖ కేటాయింపు అవసరం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలలుగా విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించకుండా, మంత్రిమంత్రి స్వయంగా నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలో కేబినెట్ విస్తరణలో విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు

# మానవజీవనానికి సంజీవని శాస్త్రీయ నృత్యకళ

## కేంద్రసంగీతనాటక అకాడమీ అవార్డుగ్రహీత కళారత్న సురభి ఆర్.వేణుగోపాల్‌రావు

**నాంపల్లి, జూన్ 8 ప్రభాతవార్త :** భారతీయ శాస్త్రీయ, జానపద, సంప్రదాయ నృత్యకళలు మానవ జీవనానికి మహత్తరమైన సంజీవని వంటివని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళారత్న సురభి ఆర్.వేణుగోపాల్‌రావు అన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండే శాస్త్రీయ నృత్యకళలను అభ్యసింపజేస్తే వారు జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిగమించి శిఖరాయమానంగా పేరుప్రఖ్యాతులు గడిస్తారని స్పష్టం చేశారు. ప్రముఖ అకాడమీ ఆఫ్ డాన్స్, మ్యూజిక్, ఫైన్‌ఆర్ట్స్ సంస్థ శివానందలహరి విద్యార్థులను అత్యుత్తమ కళాకారులుగా తీర్చిదిద్ది భారతీయ కళాసంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడంలో అందెవేసిన చెయ్యని కొనియాడుతూ సంస్థ గురువుల కళాసేవలను ప్రశంసించారు.

ఈ సందర్భంగా కళాకారులు తమ శాస్త్రీయ నృత్యప్రదర్శనలను ముందుగా గణేశ భజనతో ప్రారంభించి పుష్పాంజలి నృత్యం, ముకుంద ముకుంద, సరస్వతీదేవి స్తుతిగీతం, నటేషకౌత్వం, జతిస్వరం, భగవద్గీత శ్లోకాలు, స్వాగతం కృష్ణా, తిల్లానా తదితర అంశాలను, చివరిగా మంగళం అద్భుతంగా ప్రదర్శించి విచ్చేసిన అశేషప్రేక్షకుల, కళాప్రియులను మైమరపించి శుభాశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రసంగీత నాటకఅకాడమీ అవార్డుగ్రహీత సురభి ఆర్.వేణుగోపాల్‌రావు, గౌరవ అతిథులు డా. ఎం.జపమాల రాణి, గురు శ్యామల శ్రీనివాస్, కె.జయశ్రీ, సంస్థ అధ్యక్షుడు బి.వివేకానంద (రాజు), బి.జ్యోతి తదితరులతో కలిసి విద్యార్థులకు శాస్త్రీయ నృత్యపరీక్షల ధృవపత్రాలను ప్రదానం చేసి శుభాశీస్సులు అందజేసి ముమ్ముందు గొప్పకళాకారులుగా అత్యున్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు నివాళి

**బిఆర్ఎస్ నాయకుల శ్రద్ధాంజలి**



**షాద్‌నగర్, ప్రభాతవార్త,జూన్8** : షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సూచనల మేరకు షాద్‌నగర్ ముఖ్య కూడలిలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సంతాపం తెలియజేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు చంద్రశేఖర్, లక్ష్మణ్ నాయక్, వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, చిన్న యాదగిరి, రాఘవేందర్, శరత్ కృష్ణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వంతెనలకు శ్రీకారం క్షేమదాయకం

**షాద్‌నగర్,ప్రభాతవార్త,జూన్8:**జాతీయ రహదారిపై పై వంతెనల నిర్మాణంతో గ్రామీణుల ప్రయాణానికి ఎంతో క్షేమకరమని, దీనికోసం కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలని కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు. షాద్‌నగర్ బైపాస్ కొత్తూరు నుండి బూర్గులవరకు జాతీయరహదారిపై రూ.100 కోట్లకు పైగా వ్యయంతో పైవంతెనల నిర్మాణానికి కృషి చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఇట్టి పైవంతెనలు ఎంతో ఉపయోగపడతాయని కేశంపేట, కొత్తూరు, ఫరూఖ్‌నగర్ మండలాలకు సంబంధించిన ప్రజలకు ఇది ఎంతో మేలు చేస్తుందని, అదేవిధంగా బెంగళూరు హైవేపై రాకపోకలు కొనసాగిస్తున్న సుదూర ప్రయాణీకులకు ఎంతో క్షేమకరమని అన్నారు.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతిపై దిగ్భ్రాంతి

**షాద్‌నగర్, ప్రభాతవార్త,జూన్8** : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ ఎన్.నవీన్‌కుమార్ రెడ్డి. మూడుసార్లు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ చేసిన కృషిని గుర్తు చేశారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అప్పుల బాధతో వ్యక్తి అదృశ్యం

**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** అప్పులబాధతో ఓ వ్యక్తి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన ధర్మబోయిన శంకరయ్య (62) ఈనెల 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లగా అతని కోసం అంతటా గాలించగా ఆచూకి లభించలేదు. దీంతో ఇంట్లో శంకరయ్య భార్య పరిశీలించగా శంకరయ్య మూడు జతల దస్తులు, బ్యాక్ పాస్ పుస్తకాలను తీసుకొని వెళ్లాడు. గతంలో అప్పుల భాధతో శంకరయ్య ఇంటి నుంచి వెళ్లిపోయి ఐదారు రోజులకు తిరిగి వచ్చాడని తెలిపారు. ఈమేరకు శంకరయ్య కుమారుడు ధర్మబోయిన తరుణ్ ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో పూజలు

చార్మినార్,జూన్8 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ ఆలయంలో జోగిని నిషా క్రాంతి ఆదివారం పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి అధ్యక్షులు జి.రాఘవేందర్,అక్కన్న మాదన్న మహంకాళీ ఆలయం కమిటి అధ్యక్షులు డి.ఆర్.ప్రభాకర్ రావు,కమిటి ప్రతినిధులు రాందేవ్ అగర్వాల;జగన్మోన్ కపూర్,ఏ.సతీష్,ఎస్.పి క్రాంతిఆ కుమాం౯,ఎం.వినోద్, జి.శ్రీనివాస్,సాయినాథ్,మేకల బండ నల్ల పోచమ్మ ఆలయం కమిటి ప్రతినిధి గోల్కొండ నవీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు పాతబస్తీలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జూన్ 8 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 9వ తేదీ సోమవారం ఉదయం 9 నుంచి 11 గంటలు వరకు చందూలాల్ బారా ్దరి,ఖాజా ఫంక్షన్ హాల్ ,రంనాస్‌పుర, బహదూర్‌పుర, ఫ్రిన్స్‌కాలనీ,బారాదరి విద్యుత్ కార్యాలయం,10 నుంచి 12 వరకు కమేలా ,రంనాస్‌పుర,2.30 నుంచి 3.30 వరకు ఐటిఐ కాలనీ,మోచీ కాలనీ,3.30 నుంచి 5.30గంటలు వరకు పురానాపూల్,బహదూర్‌పుర, దేవిబాగ్,దూద్‌బౌలి,9 నుంచి 12 గంటలు వరకు నలంద నగర్,వెంకటేశ్వర్‌ఎన్‌క్లేవ్,డాక్టర్ కాలనీ, సిరిమల్లె నగర్,లోటస్ స్కూల్,న్యూ ఫ్రెండ్స్ కాలనీ,లక్ష్మీ నగర్, ప్లీశాంత్ పార్కు,సోమిరెడ్డి నగర్,నందన వనం ,2.30 నుంచి 5.30 వరకు జనప్రియ అపార్టుమెంట్,లక్ష్మీనగర్,ప్లీశాంత్ పార్కు,లక్ష్మీనగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

## పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు

**షాద్‌నగర్,ప్రభాతవార్త, జూన్8 :** కాంగ్రెస్ రాజ్యంలో పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేత, మాజీ వార్డు సభ్యుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కార్యకర్తలకే దళిత బంధు ఇచ్చారని గుర్తుచేశారు. అది కూడా ఊరికి ఒకటి, రెండు మాత్రమే ఇచ్చారని, ఒక్కో ఊరిలో మొత్తమే రాలేదని అన్నారు. ఇచ్చిన దళిత బంధు కూడా ఆర్థికంగా ఉన్నవారికి ఇచ్చారని, ఆ పార్టీ దళితుల్లో కూడా ఒక్కరికి ఇద్దరికి ఇచ్చి దళితుల మధ్యన చిచ్చుపెట్టారని గుర్తు చేశారు. పేరుకు ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందులో కూడా బీఆర్ఎస్ కార్యకర్తలను గుర్తించి తమ పార్టీ వారికే అందజేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇండ్లు అందుతాయని ఎర్రోళ్ల జగన్ తెలిపారు.

## మహిళా శక్తిని చాటుదాం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూన్8** : సమాజంలో అన్ని రంగాల్లో మహిళల శక్తిని చాటాలని ఫరూఖ్‌నగర్ మండలం బీసీసన అధ్యక్షురాలు జక్కుల జలజ పిలుపునిచ్చారు. మండల బీసీసేన అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో మహిళా కమిటీరంగంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. అధ్యక్షురాలుజక్కులజలజ మాట్లాడుతూ బీసీలందరు ఏకతాటిపైకి రావాలని, ప్రతి మహిళ చైతన్యవంతురాలు కావాలని గ్రామాల వారిగా, పట్టణాల వారిగా ఎదుగుదల అనేది మహిళల నుండి సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో రంగంపల్లి గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఫరూఖ్‌నగర్ మండల సహాయ కార్యదర్శిగా పురుగుల సుజాతని ఎన్నుకోవడం జరిగిందని, రంగంపల్లి గ్రామంలో బీసీలు ఎప్పుడు ముందంజలో ఉండాలని, ప్రతి ఒక్క మహిళ ముందుకు రావాలని వారి మాటల ద్వారా గ్రామ కమిటీలోని సభ్యులకి తెలియజేయడం జరిగిందని, ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జిల్లా బీసీసేన అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్, అసెంబ్లీ బీసీసేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప, జిల్లేడ్ చౌదరిగూడ మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, ఫరూఖ్‌నగర్ మండల ఉపాధ్యక్షురాలు అనుప ప్రవంతి రాజు, కార్యక్రమాన్ని గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అధ్యక్షురాలిగా పురుగుల అంబమ్మ, ఉపాధ్యక్షురాలిగా పురుగుల లావణ్య, ప్రధాన కార్యదర్శిగా పురుగుల స్వరూప, కార్యదర్శి జవ్వాజి అనిత, సహాయ కార్యదర్శిగా పురుగుల లలితను ఎన్నుకున్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకువెళ్లాలి

ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త: అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అన్ని వర్గాలకు రిజర్వేషన్లు, పదవులు సిద్దిస్తున్నాయని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 217వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో డిసిసి కార్యదర్శి అంజనేయులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అన ంతరం భారత రాజ్యాంగ పీఠికపై అరుణ్‌కుమార్ ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో నాయకులు కె.నర్సింగ్‌రావు, తాల్క రాములు, రాజేశ్‌కుమార్, నర్సింగ్‌రావు, గణేశ్‌గౌడ్, కృష్ణంరాజు, ఆనంద్, రామప్ప, విష్ణు, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశానికి హాజరుకాకుండా దశరథ్ నాయక్ ముందస్తు అరెస్ట్

కడ్తాల్,జూన్ 8, ప్రభాత వార్త : రేవంత్ సర్కార్ అధికారంలోకి రాకముందు అనేక మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గిరిజన సమావేశానికి హాజరుకావడానికి వెళుతున్న దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తనను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని దశరథ్ నాయక్ తేల్చి చెప్పారు

## ఎంఐఎం ఆధ్వర్యంలో ఈద్ మిలాప్

చార్మినార్,జూన్8ప్రభాతవార్త: ఎఐఎంఐఎం ఆధ్వర్యంలో దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈద్ మిలాప్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,ఎంఐఎం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి,యాకుత్‌పుర ఎమ్మెల్యే మెహరాజ్‌హుస్సేన్,కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయిద్దీన్,బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్,నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్,మాజీ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్సీ అఫెందీతో పాటు ఎంఐఎం కార్పొరేటర్లు,నాయకులు పాల్గొన్నారు.

## చేప ప్రసాదం పంపిణీ

చార్మినార్,జూన్ 8 ప్రభాతవార్త : మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీ దూద్‌బౌలిలోని బత్తిని గౌడ్ సోదరుల నివాసంలో ఆదివారం చేప ప్రసాదంపంపిణీ కార్యక్రమం జరిగింది.నాంపల్లిలోని ఎగ్జిబిషన్‌లో గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ జరిగిన్పటికి గౌడ్ సోదరుల తమ కుటుంబ సభ్యులకు,బంధువులతో పాటు దూర ప్రాంతాలు నుంచి వచ్చిన అస్తమా వ్యాధిగ్రస్థులకు చేప ప్రసాదాన్ని పంపిణీ చేశారు.సోమవారం దూద్‌బౌలిలోని బత్తిని గౌడ్ సోదరుల నివాసంలో చేప ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నామని బత్తిని గౌరీశంకర్ గౌడ్ తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అందె బాబయ్యను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు



**షాద్‌నగర్ బీజేపీ నాయకుల ఆగ్రహం**

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్8) : సలహాకు, విమర్శకు తేడా తెలియని కాంగ్రెస్ నాయకులకు బీజేపీ నేత అందె బాబయ్యను విమర్శించే స్థాయి లేదని షాద్‌నగర్ బీజేపీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాబయ్య రాజకీయ జీవితం ప్రారంభించినప్పుడు మీలో కొంతమంది పుట్టే ఉండరని, మీ సంక్షేమ పథకాలు నిజంగా ప్రతి పేదవాడికి చేరితే మా బీజేపీ నాయకులు గ్రామాల్లో పర్యటించే పరిస్థితి ఎందుకొస్తుందని, ప్రజల్ని మోసం చేస్తూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో సర్పంచులు లేక, ఎన్నికలు నిర్వహించడం చేతకాక గ్రామాల్లో పాలన అస్తవ్యస్తమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బాబయ్య తన హయాంలో ఎన్ని ఇల్లు కట్టించారో 30 ఏళ్ల వెనక్కి వెళితే తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 150 ఇందిరమ్మ గృహాల లబ్దిదారుల వివరాలు గ్రామ పంచాయతీలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ సీనియర్ బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, రామేశ్వరం, రాయికల్ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. మీలాంటి తమ్ముళ్లు ఉన్నారు కాబట్టే బాబయ్యను ఓడించారుబీజేపీ నాయకుల తీరును విమర్శించిన మాజీ ఉప సర్పంచ్ సురేష్ యాదవ్‌ఉన్నమాట అంటే ఉలుకెక్కువ అన్నట్టుగా బీజేపీ నాయకుల వ్యవహారం మారిందని రామేశ్వరం డిప్యూటీ సర్పంచ్ సురేష్ యాదవ్ విమర్శించారు.

కాంగ్రెస్ నాయకులు వాస్తవాలు మాట్లాడితే బీజేపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, వాస్తవాలు గ్రహించలేకపోతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి బీజేపీ నాయకులు పరితపిస్తున్నారని, తప్పకుండా అన్ని పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇళ్లను ఇస్తారని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నట్లుగా మౌనిక, భాస్కర్, కరుణ, నరేష్, శంషాబాద్ జయమ్మ, యాదయ్య గౌడ్‌లకు సంబంధించిన ఇల్లు కూడా జాబితాలో పేర్లు నమోదు చేయడం జరిగిందని, కళ్లుండి కూడా చూడలేని గుడ్డివాళ్లుగా బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. గత 30 ఏళ్లలో బాబయ్య ఎన్ని ఇళ్లు ఇచ్చారో ఖచ్చితంగా వెనక్కి వెళ్లి చూద్దామని, ఇల్లు ఇచ్చిన వారిని కలుసుకుందామని సవాల్ విసిరారు. బీజేపీ అధికారంలో ఇక్కడు అధికారంలో ఎప్పుడు లేదని, అంతకు ముందు బీఆర్ఎస్‌లో ఉండి ఎలాంటి ఇండ్లు ఇవ్వలేదని, బాబయ్య రెండు పార్టీలలో సాధించింది శూన్యమని, ఇది బీజేపీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏం చేయాలో, ఏ పథకాలను ఎక్కడ ఉంచాలో తమకు తెలుసని బీజేపీ ఉచిత సలహాలు పొందే అవసరం తమకు లేదని అన్నారు.

## మున్సిపల్ బిజెపి కార్యవర్గం ఎంపిక

**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి నూతన కార్యవర్గాన్ని అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ప్రకటించారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ నాయకులతో చర్చించి ఇంచార్జ్ వెంకట్‌రెడ్డి అందరి ఆమోదంతో కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. భారతీయ జనతాపార్టీ ఘట్‌కేసర్ మున్సిపల్ ఉపాధ్యక్షులుగా పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్, పొల్గురం మహేందర్ మాదిగ, గుండ్ల రామతీర్థగౌడ్, పడిగెం వీరేశ ం, ప్రధానకార్యదర్శులుగా చెల్లక శ్రీధర్ మాల, మంగు రాధిక, కార్యదర్శులుగా మద్దోజు సిద్దిరాజు, ఆకుల మౌనిక, మడిపడిగె అంజనేయులు, పూదరి శ్రేయభవాని, కోశాధికారిగా మెడబోయిన నరేశ్ ముదిరాజ్, సహాకోశాధికారిగా గొలికర్ పవన్‌సింగ్‌లను నియమించినట్లు తెలిపారు. మున్సిపల్‌లో బిజెపి బలోపేతానికి నూతన కమిటీ సమిష్టిగా కృషి చేస్తుందని మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కీలకమైన మున్సిపల్ ప్రధానకార్యదర్శి పదవిలో చెల్లక శ్రీధర్‌ను నియమించారు. గతంలో ఆయన మున్సిపల్ కార్యదర్శిగా, గ్రామశాఖ ప్రధానకార్యదర్శిగా,2013 నుంచి క్రియాశీలక సభ్యునిగా అంతకుముందు ఆర్ఎస్ఎస్‌లో సభ్యులుగా ఉంటూ బిజెపి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. తనపై విశ్వాసంతో మున్సిపల్ ప్రధానకార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డికి శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనకు అప్పగించిన భాధ్యతలను సక్రమంగా నిర్వహించి బిజెపికి విధేయుడుగా ఉంటానని మున్సిపల్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## నేటి నుంచి 21 వరకు సంకల్ప సహకారం

**ఘట్‌కేసర్,జూన్ 8, ప్రభాతవార్త:** వికసిత్‌భారత్, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలో భారతదేశం ఏవిధంగా అభివృద్ధి చెందిందో వివరించడానికి వికసిత్ భారత్ ఏలా సాకారం కానుందో ప్రజలకు తెలియజేయడానికి ఈనెల 9 నుంచి 21 వరకు సంకల్ప సహకారం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి ఇంచార్జ్ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లోని ఆర్యవైశ్యశ్రీవాసవీ కళ్యాణ మండపంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈసందర్భంగా సంస్థాగత అంశాలు, స్థానిక సమస్యలపై చర్చించి పరిష్కరించడానికి ఆమోదం తెలిపారు. శక్తి కేంద్ర ఇంచార్జ్‌లను నియమించి బూత్‌స్థాయిలో పార్టీ పటిష్టత పరిచేందుకు చర్చించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. కార్యశాల అన ంతరం మున్సిపల్ కోర్ కమిటీని అధికారికంగా ప్రకటించి నియామకపత్రాలను ఆయన అందజేశారు.

## మండల బిజెపి కార్యవర్గం నియామకం

**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలశాఖ బిజెపి పూర్తి స్థాయి నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు రూరల్ అధ్యక్షులు బసవ రాజుగౌడ్ ఆదివారం నాడొక ప్రకటనలో తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా ఎరుపుల జయ, ఉదారి కృష్ణయాదవ్, మేల సురేశ్, పాముకుంట్ల బాల్‌రాజ్, ప్రధానకార్యదర్శులుగా పోలు భాస్కర్, గోబరి మన్యం, కార్యదర్శులుగా మాయ నరేశ్, చింతకింది సుధాకర్, కానుగంటి ఊర్మిళ, వియ్యపు రమేశ్‌నాయుడు, కోశాధికారిగా మండల సంధ్యారాణిలను నియమించారు. నూతన కమిటీలో నియమితులైన నాయకులు క్రమశిక్షణతో పని చేస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని బసవ రాజుగౌడ్ సూచించారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల వెంకటేష్ సాయం

**తలకొండపల్లి జూన్8,ప్రభాతవార్త;** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన జాజాల శేఖర్ ఆదివారం అకస్మాత్తుగా మృతి చెందారు. జాజాల శేఖర్ మృతి విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధ్యత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతుడు జాజాల శేఖర్ దహన సంస్కార ఖర్చుల నిమిత్తం తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మృతుని కుటుంబానికి 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి యాదయ్య, మిద్దె జంగయ్య, కానుగుల రాజు, పెరుమల సుధాకర్, రామకృష్ణ, అడవయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## =ప్రభుత్వ బడులు నాణ్యమైన విద్యా కేంద్రాలు..

**దుద్యాల్,జూన్8,ప్రభాతవార్త:** ప్రభుత్వ బడులు నాణ్యమైన విద్యా కేంద్రాలు అని దుద్యాల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు రవీందర్ గౌడ్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా లగచర్ల గ్రామంలో ప్రైవేటు బడులకు పోయే పిల్లల ను, బడి మానివేసిన పిల్లల ను, బడి బయట పిల్లల ను ఇంటింటి సందర్శన ద్వారా గుర్తించి వారి వివరాల ు అన్నింటి నమోదు చేసుకొని పిల్లల ు దుద్యాల ఉన్నత పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంగవైకల్యం కలిగి ఉండి చదువుకు దూరం అవుతున్న అమ్మాయిని రవీందర్ గౌడ్ మనోధైర్యాన్ని కల్పించి అమ్మాయి పాఠశాలకు వచ్చి పోవడానికి సిడబ్ల్యూ చేస్తారా ఫ్రైస్ సైకిల్ అందించే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ బడుల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు కల్పించబ డతాయన్నారు. గణిత ల్యాబ్, సైన్స్ ల్యాబ్, విశాలమైన ఆట స్థలము, కరాటే, యోగా లాంటివి నేర్పించబడతాయని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి నాయక్, అభయ్ కుమార్, రాములు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాత మిత్రుల కలయిక

**కొత్తూరు, ప్రభాతవార్త, (జూన్8)** : కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్నవిద్యార్థులుపూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పపిరస్ రిసార్ట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు పద్మ, బిక్షపతి, నారాయణలను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడిపారు. ఒకరితో ఒకరు తమ తమ అనుభవాలను పంచుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత అందరం ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని వివిధ ఉద్యోగాలు చేస్తూ, గొప్ప స్థాయికి ఎదిగినా తాము చదువుకున్న పాఠశాలను, ఉపాధ్యాయులను గుర్తు చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో వారి వారి రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి



షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్8) : యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఎదగాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ టైంను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంద్రాతి బాలరాజు గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు బర్మలి ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగిలిగిద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాజు, మాజీ ఎంపీటీసీ కోట్ల శ్రీశైలం, అప్పారెడ్డిగూడ మాజీ ఉప సర్పంచ్ సీతారాములు, శ్రీను, శేఖర్, శివయ్య, బుడ్డ నర్సింహులు, మాజీ ఎంపీటీసీ భార్గకుమార్ రెడ్డి, బర్మలి జంగయ్య, రాయికల్ సురేందర్, విజయ్ కుమార్ గౌడ్, పోలెమోని భరత్, లడ్డు, లు పాల్గొన్నారు.